**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 23 .06.2017.**

# <u>పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" ఉత్తర్వులు</u>

ది.25.06.2017న విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్, మాచవరం మరియు పటమట పోలీస్‌స్టేషన్ల పరిధిలో 4 కేంద్రాలలో ఉదయం 10.00 గంటల నుండి 12.30 గంట వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఎ.పి.పి.ఎస్.సి)కు సంబందించిన అసిస్టెంట్ సోషల్ వెల్‌ఫేర్ / అసిస్టెంట్ బి.సి. వెల్‌ఫేర్ వారి ఆన్‌లైన్ పరీక్షలు జరుగనున్నాయి.

పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్. గారు పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద ***<u>ది.25.06.2017న "144 (2) సి.ఆర్.పి.సి.సెక్షన్ '</u>*** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

"144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, ఆయుధాలు, రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు మరియు ఇంటర్‌నెట్ సెంటర్లను, జిరాక్స్ సెంటర్లను తెరువరాదు.

-- xx --